క్లుప్తంగా

బిషప్ సేవలు స్ఫూర్తిదాయకం



బిషప్ అరుళయ్యకు నివాళులర్పిస్తున్న శాంతి సేవా సొసైటీ ప్రతినిధులు

కడప కల్చరల్ : బిషప్ అరుళయ్య సేవలు స్ఫూర్తిదాయకమని శాంతి సేవా సొసైటీ వ్యవస్థాపకులు మడగలం ప్రసాద్ పేర్కొన్నారు. బిషప్ అరుళయ్య అభిషేక వార్షికోత్సవం సందర్భంగా శాంతి సేవా సొసైటీ కార్యాలయంలో సభ్యులుఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప, చిత్తూరు జిల్లాల్లో ఎనలేని సేవలు చేసిన అరుళయ్య ఆదర్శప్రాయుడన్నారు. పేద బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు, ప్రజలు అత్యున్నత స్థానాలకు చేరేందుకు తమ వంతు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణరెడ్డి, సాయి, పావని, స్రవంతి, అమృత, తదితరులు పాల్గొన్నారు.

22వ తేదీన ఎర్త్ డే నిర్వహించాలి

కడప ఎడ్యుకేషన్ : ఎర్త్ డే 2024ను పురస్కరించుకుని జిల్లాలోని అన్ని యాజమాన్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఈ నెల 22న తమ పాఠశాలల్లో ర్యాలీ, కాంపిటేషన్, వ్యాసరచన పోటీలను నిర్వహించాలని డీఈఓ మర్రెడ్డి అనురాధ తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వహణకు సంబంధించిన డ్యాకుమెంటేషన్, ఫొటోలు మరియు విద్యార్థుల జాబితాను ఈ నెల 22న సాయంత్రం ఏపీ నేషనల్ గ్రీన్ కార్ప్స్ జిల్లా కోఆర్డినేటర్ వెంకటరమణయ్యకు వాట్సాప్ ద్వారా 7893699160కు పంపాలని డీఈఓ మర్రెడ్డి అనురాధ తెలిపారు.

వైఎస్సార్‌సీపీ నగర ఉపాధ్యక్షుడి ఎంపిక



రమణయాదవ్‌కు నియామక పత్రం అందిస్తున్న డిప్యూటీ సీఎం అంజద్‌బాషా

కడప కార్పొరేషన్ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర ఉపాధ్యక్షుడిగా కె.వెంకట రమణయాదవ్‌ను నియమించినట్లు ఉప ముఖ్యమంత్రి ఎస్‌బి అంజద్‌బాషా తెలిపారు. శనివారం ఆయనకు నియామక ఉత్తర్వులు అందజేశారు. రమణయాదవ్ మాట్లాడుతూ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి చేస్తానని చెప్పారు.

వైవీయూ పరిధిలో సెలవులు ప్రకటించాలి



వీసీకి వినతిపత్రం అందజేస్తున్న జీసీటీఏ నాయకులు

వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీ కళాశాలలకు వేసవి సెలవులు ప్రకటించాలని ప్రభుత్వ కళాశాలల అధ్యాపకుల సంఘం (జీసీటీఏ) ఉమ్మడి కడప జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డా.శశికాంత్‌రెడ్డి, డా.ఆర్.నీలయ్య కోరారు. వైవీయూ వీసీ ఆచార్య చింతా సుధాకర్‌ను కలిసి శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జీసీటీఏ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎండతీవ్రత పెరిగిన నేపథ్యంలో జూనియర్ కళాశాలలు, పాఠశాలలకు సెలవులు ప్రకటించిన విధంగానే డిగ్రీ కళాశాలలకు వేసవి సెలవులు ఇవ్వాలని కోరారు.

నిబంధనలు తప్పక పాటించాలి

డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ మీరా ప్రసాద్



మాట్లాడుతున్న డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ మీరా ప్రసాద్

కడప అర్బన్ : అగ్ని ప్రమాదాల నివారణకు రక్షణ నిబంధనలను తప్పక పాటించాలని డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ మీరా ప్రసాద్ అన్నారు.

కడపలోని అగ్నిమాపక కేంద్రంలో శనివారం అగ్నిమాపక ముగింపు వారోత్సవాలు నిర్వహించారు. డీటీసీతోపాటు స్టెప్ ఆఫీసర్ సాయి గ్రేస్ పాల్గొన్నారు. మీరా ప్రసాద్ మాట్లాడుతూ రక్షణ విషయంలో రాజీ పడరాదన్నారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక అధికారులు ఐ.ధర్మారావు, పి.బసివిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యం

వాడవాడలా ఊపందుకున్న ఎన్నికల ప్రచారం

కడప కార్పొరేషన్ : నామినేషన్ల పర్వం మొదలవడంతో ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. వైఎస్సార్‌సీపీ కడప నియోజకవర్గ అభ్యర్థి, ఉప ముఖ్యమంత్రి అంజద్‌బాషా, పార్లమెంటు సభ్యులు వైఎస్ అవినాష్‌రెడ్డికి మద్దతుగా శనివారం ప్రచారం సాగింది.

మేలు చేశానని చెప్పే దమ్ము చంద్రబాబుకు లేదు : ఉప ముఖ్యమంత్రి అంజద్‌బాషా

నేను మీకు మేలు చేశాను...నాకు ఓటేయమని అడిగే దమ్ము చంద్రబాబుకు లేదని ఉప ముఖ్యమంత్రి ఎస్‌బి అంజద్‌బాషా పేర్కొన్నారు. స్థానిక 19వ డివిజన్‌లోని ఎర్రముక్కపల్లె, కందిపాళెంలో, సాయంత్రం 20వ డివిజన్‌లోని ఏపీహెచ్‌బీ కాలనీ, ప్రకాష్ నగర్‌లలో ఆయన శనివారం ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా అంజద్‌బాషా మాట్లాడుతూ 2014 నుంచి 2019 వరకూ సీఎంగా ఉన్న చంద్రబాబు జిల్లాకు నయాపైసా నిధులు ఇవ్వలేదని గుర్తు చేశారు. జిల్లా ముద్దుబిడ్డ వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయ్యాక కడప నగరంలోని రూ.2400 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, 19వ డివిజన్ ఇన్‌చార్జి లక్ష్మయ్య, 20వ డివిజన్ ఇన్‌చార్జి శ్రీరంజన్‌రెడ్డి, పార్టీ నాయకులు పి.జయచంద్రారెడ్డి, ఎస్ సుబ్బారెడ్డి, భరత్, ఏ.బాలక్రిష్ణారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, మునిశేఖర్‌రెడ్డి, అర్జున్, పి.నాగరాజు, పస్తం అంజి, సీఎం.రెడ్డి, షఫీ, సింధేరవి, పత్తిరాజేశ్వరి, టీపీ వెంకట సుబ్బమ్మ, బండి మరియలు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలన చూసి ఓటేయండి : ఎమ్మెల్సీ రమేష్ యాదవ్

సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పాలన చేస్తున్న వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డికి ఓటేయాలని ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ కోరారు. పెండ్లిమర్రి మండలం ఉలవలపల్లె, కారపురెడ్డిపల్లె, ఏరాసుపల్లె, నాగాయపల్లెలో వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు బంగారు నాగయ్య యాదవ్ ఆధ్వర్యంలో శనివారం ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవులను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చేస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ ఛైర్మెన్ బాలయ్య యాదవ్, కొప్పుల శివయాదవ్, రమణ, క్రిష్ణ, జెడ్పీటీసీలు పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేద్దాం : వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కె. సురేష్ బాబు

కడప కార్పొరేషన్ : ఫ్యాన్ గుర్తుకు ఓటేసి జగనన్నను మళ్లీ సీఎం చేద్దామని వైఎస్సార్‌సీపీ రీజనల్ కో ఆర్డినేటర్, కడప మేయర్ కె.సురేష్ బాబు అన్నారు. శనివారం సాయంత్రం స్థానిక 4వ డివిజన్‌లోని ఆర్‌కే నగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్‌బాబు మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు 99 శాతం అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. వరత్న పథకాలు మళ్లీ కొనసాగాలంటే వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలన్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు ఎస్.యానాదయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు సీహెచ్ వినోద్, ఆర్‌వీ రమణ, కంచుపాటిబాబు, పస్తం అంజి, సింధు పాల్గొన్నారు.

విద్యకు అధిక ప్రాధాన్యం : ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి

సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పాలన చేస్తున్న వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి ఓటేయాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎంవీ.రామచంద్రారెడ్డి కోరారు. శనివారం స్థానిక 44వ డివిజన్‌లో టీటీడీ బోర్డు సభ్యులు మాసీమ బాబుతో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో విద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చిన ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ అన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా అంజద్‌బాషాను అత్యధిక మెజార్టీతో గెలిపించాలనివిజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బాలస్వామిరెడ్డి, రామక్రిష్ణారెడ్డి, రామలక్ష్మమ్మ పాల్గొన్నారు.



19వ డివిజన్‌లోని ఎర్రముక్కపల్లెలో ప్రచారం నిర్వహిస్తున్న డిప్యూటీ సీఎం



20వ డివిజన్ ప్రకాష్ నగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న డిప్యూటీ సీఎం అంజద్‌బాషా

■ కడప నగరంలోని 25వ డివిజన్‌లో కార్పొరేటర్ కె. సూర్యనారాయణరావు ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ గల్ఫ్ కన్వీనర్ బీహెచ్.ఇలియాస్, ఎన్ఆర్ఐలు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైఎస్.అవినాష్ రెడ్డిని ఎంపీగా, ఎస్‌బి.అంజద్‌బాషాను కడప ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐలు షేక్ అన్సర్‌బాషా, మహ్మద్ జిలాన్, బాబు బాయ్, షేక్ గయాజ్, షేక్ అబ్రార్, ఇలాహి, సాదిక్, ఫైరోజ్, సద్దాం, జావేద్, షబ్బీర్ పాల్గొన్నారు.

■ నగరంలోని 28వ డివిజన్‌లో ఆ డివిజన్ కార్పొరేటర్ షేక్ అరీఫుల్లా బాషా ఆధ్వర్యంలో మాజీ మున్సిపల్ ఛైర్మెన్ హరీంద్రనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి శివప్రసాద్, తోటక్రిష్ణ తదితరులు ప్రచారం నిర్వహించారు. కులమతాలకు అతీతంగా పాలన చేస్తున్న జగనన్నను మళ్లీ సీఎం చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కోలా కొండయ్య, శివకేశవ, రామక్రిష్ణ, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.



44వ డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ ఎంవీ రామచంద్రారెడ్డి, టీటీడీ బోర్డు సభ్యులు మాసీమ బాబు



పెండ్లిమర్రి మండలంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, బంగారునాగయ్య యాదవ్, తదితరులు



4వ డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు కె. సురేష్‌బాబు



25వ డివిజన్ ఆకుల వీధిలో ప్రచారం నిర్వహిస్తున్న గల్ఫ్ కన్వీనర్ ఇలియాస్, ఎన్ఆర్ఐలు



28వ డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న మాజీ మున్సిపల్ ఛైర్మెన్ హరీంద్రనాథ్

విద్యాభివృద్ధికి సమష్టి కృషి

జిల్లా విద్యా శాఖ అధికారి మర్రెడ్డి అనురాధ

కడప ఎడ్యుకేషన్ : విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు, సిబ్బంది కలిసి సమష్టి కృషి చేయాలని డీఈఓ మర్రెడ్డి అనురాధ సూచించారు. విద్యా సంవత్సరం ముగింపు సందర్భంగా కడప నగరంలోని నగర పాలక కార్యాలయ సమావేశ మందిరంలో ఉపాధ్యాయులకు శనివారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్కూల్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్ ఆదేశాలను ఉపాధ్యాయులు తప్పని సరిగా అమలు చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు లైబ్రరీ అలవాటు చేయాలని, వేసవిలో ఎస్సే రైటింగ్, డ్రాయింగ్, గణితం ఇతర వాటిపై తర్ఫీదు పొందేలా సూచనలు చేయాలన్నారు. అధికారులు పాలెం నారాయణ, ఇర్షాద్ ఆహ్మద్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులపై డీఈఓ ఆగ్రహం..



మాట్లాడుతున్న డీఈఓ మర్రెడ్డి అనురాధ

ఫార్మెటివ్, సమ్మెటివ్ అసెస్‌మెంట్ మార్కులను ఆన్‌లైన్‌లో నమోదు చేయని ఉపాధ్యాయులపై డీఈఓ మర్రెడ్డి అనురాధ ఆగ్రహం వ్యక్తం చేశారు. పరీక్షలు ముగి చాలా రోజులవుతున్నా ఇంత వరకు నమోదు చేయలేదని, నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవన్నారు. అనంతరంసిబ్బంది బ్రహ్మానందరెడ్డి, జ్వాలాపతి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫరూక్ ఆహ్మద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సేవాభావాన్ని పెంపొందించడమే లక్ష్యం

వైవీయూ : సమాజంలో సేవాభావాన్ని పెంపొందించడమే భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ లక్ష్యమని ది భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ క్యాంపు లీడర్ శకుంతల పేర్కొన్నారు. కడప నగరంలోని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రాంతీయ కార్యాలయంలో త్రితీయ సోపాన్ టెస్టింగ్ క్యాంపు శనివారం ప్రారంభమైంది. తొలిరోజున వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన గైడ్స్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిర్వహించారు. అనంతరం శకుంతల మాట్లాడుతూ విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జాతీయ సమైక్యత అలవర్చేలా శిక్షణ ఇస్తున్నామన్నారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్ కెప్టెన్ ప్రమీల మాట్లాడుతూ ఈ నెల 20 నుంచి 24వ తేదీ వరకు ఐదు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శారీరక దృఢత్వం, వ్యక్తిగత వృద్ధికి అవకాశాలను అందించడం, తదితర అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రతినిధులు ఎం.లక్ష్మీకర్, చంద్రావతి, గైడ్స్ పాల్గొన్నారు.



త్రితీయ సోపాన్ టెస్టింగ్ క్యాంపు ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న క్యాంపు లీడర్ శకుంతల

నన్నారితో దోస్తీ.. వేడికి స్వస్తి..

కడప కార్పొరేషన్ : రోహిణి రాకముందే రోళ్లు పగులుతున్నాయి. ఎన్నడూ లేనంతగా ఈసారి ఎండలు మండుతున్నాయి. సాయంత్రం ఆరు దాటినా వేడి తగ్గకపోవడంతో జనం ఉక్కపోతతో అల్లాడి పోతున్నారు. ఈ క్రమంలో జనం చల్లని పానీయాల వైపు పరుగు పెడుతున్నారు.

వేసవి తాపాన్ని నియంత్రించే దివ్య ఔషధం

పని మీద ఓ అరగంట బయట తిరిగొస్తే చాలు ఎండకు మనిషి అలిసి పోతున్నాడు. ఈ క్రమంలో చల్లగా తాగాలని ఫ్రిజ్‌లో ఏది కనిపిస్తే అది తాగేస్తున్నాడు. ఇది సరికాదని శీతల పానీయాలతో ఒంట్లో చల్లదనం మాట అటుంచితే మరింత వేడి చేస్తుందని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఎండలకు సరైన చల్లదనం ఇచ్చేది నన్నారి పానీయమేనని గుర్తు చేస్తున్నారు. వేసవి తాపాన్ని నియంత్రించే దివ్య ఔషధంలా ఇది పని చేస్తుందంటున్నారు.

సుగంధ వేర్లతో తయారీ

నన్నారి పానీయాన్ని సుగంధపాల వేర్లతో తయారు చేస్తారు. సుగంధపాల వేర్లు ఇతర వేర్లలాగా భూమిలోకి దిగబడడం.. తీగల్లాగా పైకి ఎగబాకడం గానీ చేయవు. ఇవి నేలమీద పాకుతూ పెరుగుతాయి. ఈ వేర్లను ముక్కలుగా కత్తిరించి ఎండబెడతారు. ఆపై నీళ్లలో మరిగించి పంచదార కలిపి ఒక ద్రవాన్ని తయారు చేస్తారు. ఈ ద్రవాన్నే నన్నారీ అంటారు. ఈ నన్నారీని కొంచెం గ్లాస్‌లో పోసి, నిమ్మకాయ రసం, సోడా కలిపితే నన్నారీ షర్బత్ అంటారు. ఒకప్పుడు కడప జిల్లాకే పరిమితమైన నన్నారీ నేడు అన్ని జిల్లాల్లోనూ లభ్యమవుతోంది. బద్వేలు, రాజంపేట, సిద్దవటం మొదలైన ప్రాంతాల్లో ఈ సుగంధపాల చెట్లు విరివిగా ఉన్నాయి.



ఆరోగ్యాన్నిచ్చే పానీయం నన్నారి



మండు వేసవిలో నిండు ఆరోగ్యాన్నిచ్చే పానీయం నన్నారి. గత 45 ఏళ్లుగా మా కుటుంబం దీన్ని తయారు చేస్తోంది. మా తండ్రి నుంచి వారసత్వంగా మాకొచ్చింది. ఏటా ఆగస్టు నుంచే సుగంధపాల వేర్లను సేకరిస్తాం. వేర్లను కట్ చేసే వారి నుంచి వాటిని కొనుగోలు చేస్తాం. నాణ్యత విషయంలో రాజీ పడడం లేదు.

– షేక్ నిజాం, డీసీ రోడ్, కడప

సేవా కార్యక్రమాలతో ఆత్మ సంతృప్తి



అన్నదానం చేస్తున్న అశోక్, తదితరుల

కడప కోటిరెడ్డిసర్కిల్ : సేవా కార్యక్రమాలతో లభించే ఆత్మ సంతృప్తి మాటల్లో వర్ణించలేనిదని జేబీవీఎస్ ది ప్రిజర్వేర్ సేవా సంస్థ వ్యవస్థాపకుడు అశోక్ తెలిపారు. శనివారం తన పుట్టినరోజు సందర్భంగా ఆయన కడప నగరంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. రిమ్స్ హాస్పిటల్ నందు 300 మందికి అన్నదానం, మహావీర్ సర్కిల్‌లో వెయ్యి మందికి మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ, రోడ్డు మీద యాచకులకు ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. అలాగే జెఎస్ఓఎస్ ఆర్గనైజేషన్లో ఉన్న 70 మంది పిల్లలకు చెరకు రసం, గువ్వల చెరువు ఘాట్ లోని మూగజీవాలైన కోతులు, ఆవులకు ఆహారం అందించారు. అశోక్ మాట్లాడుతూ ఏడాదిలో కనీసం పుట్టినరోజు నాడైనా సేవా కార్యక్రమాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వలంటీర్లు వరప్రసాద్, విజయ్, కొండయ్య, అనిల్, సూర్యకాశి, తదితరులు పాల్గొన్నారు.

మండే ఎండలతో జరభద్రం



మాట్లాడుతున్న డాక్టర్ జవహర్‌రెడ్డి

కడప కోటిరెడ్డిసర్కిల్: రోజు రోజుకూ ఎండలు మండుతుండడంతో, ఉష్ణోగ్రతలను దృష్టిలో పెట్టుకుని జాగ్రత్తలు పాటించాలని హోమియో కేర్ వైద్యులు డాక్టర్ జవహర్‌రెడ్డి, డాక్టర్ సుస్మిత రెడ్డి పిలుపునిచ్చారు. కడప నగర శివారులోని రామిరెడ్డి ఫార్మసీ కళాశాలలో జాతీయ సేవా సమితి సమన్వయకర్త డాక్టర్ పద్మాకర్ ఆధ్వర్యంలో శనివారం అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ఎండల తీవ్రత పెరిగిన నేపథ్యంలో వడదెబ్బకు గురికాకుండా తమను తాము కాపాడుకోవాలన్నారు.ఉదయం, సాయంత్రం మాత్రమే పనులు చేసుకోవాలన్నారు. తాగునీరు అధికంగా తీసుకోవాలని, ఎండలో వెళ్లేటపుడు గొడుగు, కళ్లద్దాలు వాడాలని సూచించారు. అనంతరం హోమియోపతి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా సమితి వలంటీర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

పందులను తరలించేందుకు చర్యలు

కడప కార్పొరేషన్ : పందులను నగరానికి దూరంగా తీసుకుపోయేందుకు తగిన చర్యలు తీసుకోవాలని నగరపాలక కమిషనర్ జీఎస్ఎస్.ప్రవీణ్‌చంద్ ఆదేశించారు. 2, 3, 4 డివిజన్లలోని ఆర్‌కే నగర్, తిలక్ నగర్, ఆచారికాలనీ, దండోరా కాలనీ, అంబేడ్కర్ కాలనీలను శనివారం ఆయన పరిశీలించారు. కార్మికులు తప్పనిసరిగా యూనిఫారం, ఐడీ కార్డు ధరించాలన్నారు. గార్బేజ్ పాయింట్లు లేకుండా తొలగించాలని, ఖాళీ స్థలాల్లో పెరిగిన పిచ్చి మొక్కలను తీసేయాలన్నారు. పందుల బెడద ఎక్కువగా ఉందని స్థానికులు తెలుపగా, వాటిని ఊరి వెలుపలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని మలేరియా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక ఇంజినీరింగ్, పబ్లిక్ హెల్త్ అధికారులు పాల్గొన్నారు.

ప్రతి పైసా లెక్కించండి

కమలాపురం : ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు చేసే ఖర్చుపై నిఘా పెట్టి ప్రతి పైసాను లెక్కించాలని కడప పార్లమెంట్ ఎక్స్‌పెండీచర్ అబ్జర్వర్ రమేష్ భారతి కేఎస్ తెలిపారు. శనివారం కమలాపురం ఆర్‌ఓ కార్యాలయాన్ని ఆయన పరిశీలించారు. ఇప్పటి వరకు జరిగిన ఎన్నికల ప్రక్రియపై ఆర్‌ఓ గణేష్ కుమార్‌తో ఆరా తీశారు. ఎన్నికల నిర్వహణకు తీసుకున్న చర్యలు, చేసిన ఏర్పాట్ల గురించి ఆర్‌ఓ ఆయనకు పూర్తిగా వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్లు వేసినప్పటి నుంచి పోలింగ్ ముగిసే వరకు ప్రతి పైసా లెక్కించాలన్నారు. సర్వేలెన్స్ టీం, ఫ్లెయింగ్ స్క్వాడ్ టీం నిఘా పెంచాలన్నారు. ఈసీ నిబంధనల మేరకు అభ్యర్థులు ఖర్చు చేసే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఈసీ నిర్ణయించిన రూ.40 లక్షల కంటే అధికంగా ఖర్చు చేస్తే అభ్యర్థిని డిస్ క్వాలిఫై చేస్తామని తెలియజేయాలన్నారు.

ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు

ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని నియోజకవర్గ నోడల్ అధికారి, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ సుధాకర్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నామినేషన్లు వేసే అభ్యర్థులు ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలన్నారు. నామినేషన్ వేసే అభ్యర్థితో సహా 5 మంది మాత్రమే రావాలన్నారు.